# గ్రీన్ వ్యాలీ

# THE GREEN VALLEY

ఆధ్యాత్మిక మాస పత్రిక
రూ. 5/-

VOLUME : **2** | ISSUE : **10** | MONTH : **DECEMBER 2011**




## "...నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు."

లూకా 2:11

పి. బి. తుకారామ్
| Pastor | 9866 787 557

వ్యక్తిగతంగా మీతో ... మాట!

# దేవా! - వందనాలు

**ప్ర**భువునందు మా కత్యంత ప్రియులైన **గ్రీన్‌వ్యాలీ** పాఠకులకు ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు వారి అద్వితీయ శుభనామములో వందనాలు తెల్పుచున్నాను.

ప్రియులారా! 2011 సం॥ ఆఖరి నెలైన డిశంబర్ మాసంలో మనము ఉన్నాము. ఆయన వాగ్ధానం ప్రకారం ***"నా నిబంధనను నేను రద్దుపరచను, నా పెదవుల గుండా బయలువెళ్ళిన మాటను మార్చను." కీర్తన 89:34.***

2011 సం॥లో మనము ఆయనను విడిచిపెట్టినా, అనేకమార్లు మర్చిపోయినా, నా బలమే, నా కడుపే నా దేవుడు, అనుకుని ఆయన చూపిన ప్రేమను ప్రకటింపలేకపోయి నప్పటికీ ఆయన మాత్రం నా నిబంధనను నేను రద్దుపరచను... అంటూనే ఉన్నాడు.

***"అడుగుడి మీకివ్వబడును, వెదకుడి మీకు దొరకును.." మత్తయి 7:7,8.***

అబ్రహాము, ఇస్సాకు, యాకోబులతో చేసిన వాగ్ధానము 400 సం॥ల తరువాత ఐగుప్తు దేశములో ఇశ్రాయేలీయులు వెట్టిచాకిరీలో మొర్రపెట్టినప్పుడు సర్వశక్తిగల దేవుడైన యెహోవా మోషేను పిలిచి మన పితరులతో చేసిన వాగ్ధానమును జ్ఞాపకం చేసుకొని ఇశ్రాయేలీయుల బానిసత్వం నుండి విడిపించిన దేవునికే మహిమ. నా పెదవుల గుండా బయలువెళ్ళిన మాటను మార్చను అని చెప్పిన దేవుడు ఉన్నవాడు అనువాడునై ఉన్నాడు.

ఈ 2011 సం॥లో వ్యాధులు, బాధలు, శ్రమలు, దుఃఖం, అవమానాలు, నిందలు, హింసలు, ఆర్థిక ఇబ్బందులు కలిగినప్పటికీ మన శత్రువుల చేతిలో నుండి విడిపించి ***"క్రీస్తు యేసు మహిమైశ్వర్యములో... మన అవసరతలు తీర్చి, మనల్ని సజీవుల లెక్కలో ఉంచియున్న దేవునికి వందనాలు తెల్పండి.' కీర్తన 136:24.***

మన ప్రియులు స్నేహితులు మనల్ని విడిచి పెట్టి దూరముగా ఉన్నప్పుడు చీకటియే బంధువర్గమైనప్పుడు ***"గాడాంధకారపులోయలలో సంచరించినను ఏ అపాయమునకు భయపడకుండా"*** ఆయన మన(నీ, నా)కు తోడై ఆయన దుడ్డుకర్రయు (అధికారం) దండము (వాక్యము)ను మనకిచ్చినందుకు... వందనాలు.

ఈ లోకంలో గొప్పవారనబడిన వారు, వారి దృష్టికి పనికిమాలిన వారమని ఎంచినప్పటికిని **1 సమూయేలు 1:16.** తన కుమారునియందు విశ్వాసముంచు వానికి నిత్యజీవం ఇవ్వటానికి ఇష్టపడ్డ తండ్రికి వందనాలు.

***"...ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరుపెట్టును." యెషయా 7:14***

ప్రియులారా! పై వచనము యొక్క నెరవేర్పు **మత్తయి 1:18-22** చదివినట్లయితే మనము గమనించగలము. ***"ఆమె యొక కుమారుని కనును. తన ప్రజలకు వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను."***

***"...పరాక్రమముగల శూరుని వలె యెహోవా నాకు (మనకు) తోడైయున్నాడు, నన్ను హింసించువారు నన్ను గెలువక తొట్రిల్లుదురు, వారు యుక్తిగా జరుపుకొనరు గనుక బహుగా సిగ్గుపడుదురు. వారెన్నడును మరువబడని నిత్య అవమానము పొందుదురు."***

"సైన్యములకధిపతియగు యెహోవా, నీతిమంతులను పరిశోధించువాడవు నీవే; నా వాజ్యెమును నీకే అప్పగించుచున్నాను. నీవు వారికి చేయు ప్రతిదండన నేను చూతును గాక! యెహోవాను కీర్తించుడి, యెహోవాను స్తుతించుడి, దుష్టుల చేతిలోనుండి దరిద్రుని ప్రాణమును ఆయనే విడిపించుచున్నాడు" యిర్మియా 20:11-13. దేవా! నీకు వందనాలు.

**క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలతో...**

ఇట్లు ప్రభు పరిచర్యలో
ఎడిటర్ **పెండ్యాల భక్త తుకారామ్..**



# HAPPY CHRISTMAS & NEW YEAR GREETINGS



**పల్లవి:** **రక్షకుండుదయించినాడట మన కొరకు పరమ రక్షకుండుదయించి నాడట - రక్షకుండుదయించినాడు, రారె గొల్లబోయలారా - తక్షణమునబోయి మన నిరీక్షణ ఫలమొందెదము ॥రక్షకుండు॥**

1. దావీదు వంశమందు ధన్యుడు జన్మించినాడు,
దేవుడగు యెహోవా మన - దిక్కుదేరి జూచినాడు ॥రక్షకుండు॥

2. గగనము నుండి దిగి - ఘనుడు గబ్రియేలు దూత
తగినట్టు చెప్పేవారికి - మిగుల సంతోష వార్త ॥రక్షకుండు॥

3. వర్తమానము జెప్పి దూత - వైభవమున పోవుచున్నాడు
కర్తను జూచిన వెనుక - కాంతుము విశ్రమం బప్పుడు ॥రక్షకుండు॥

4. పశువుల తొట్టిలోన - భాసిల్లు వస్త్రములజుట్టి
శిశువును గనుగొందురని శీఘ్రముగను దూత తెల్పె ॥రక్షకుండు॥

5. అనుచు గొల్ల లొకరి కొక - రానవాలు జెప్పకొనుచు
అనుమతించి కడకు క్రీస్తునందరికీ దెల్పినారు ॥రక్షకుండు॥

# ఆ దినములలో...

సైమన్ డేనీ | 9247181897



## లూకా 2:1

కైసరు ఔగుస్తు = సీజర్ అగస్టస్. జూలియస్ సీజర్ తర్వాత అధికారాన్ని చేపట్టడానికి కాయిస్ ఆక్టేవియస్ సిద్ధంగా ఉన్నాడు. వీడు జూలియస్ సీజర్‌కి దత్తపుత్రుడు, ముద్దుల మేనల్లుడు. క్రీస్తు పూర్వం 29 నుండి క్రీస్తు శకం 14 వరకు రాజ్యం ఏలాడు. జూలియస్ సీజర్ క్రీ.శ.44లో చనిపోయాడు. వీడి మరణానికి ముందు, తర్వాత కూడా రోమా సామ్రాజ్యం అధికారాల కోసం కొట్టుమిట్టాడింది. క్రీస్తు పూర్వం 31 లో ఆక్టేవియస్ తిరుగులేని మహారాజుగా సింహాసన మెక్కాడు. క్రీస్తు పూర్వం, ఏక్టియమ్ అనే స్థలంలో, మిలిటరీ యుద్ధంలో ఆంథోనీ అనే ఒకే ఒక్క శత్రువుని ఓడించడం తో ఈ కార్యం సుళువుగా జరిగిపోయింది. రోమా ప్రభుత్వం ఆక్టేవియస్‌నే రోమాసామ్రాజ్యపు మొట్టమొదటి చక్రవర్తిగా చాటించింది. రెండు సంవత్సరాల తర్వాత వాడికి "ఔగుస్తు" (ఆగస్టస్) అనే బిరుదును ఇచ్చి సత్కరించారు. "మహా ఘనత వహించిన" అనే అర్థం వచ్చే ఈ బిరుదు మతానికి సంబంధించింది! రోమాసామ్రాజ్యంలో నున్న ఇతర అధికారాలన్నీ తుడిచేసారు. మిలిటరీ సర్వశక్తులు, అధికారాలు అన్నీ కూడా ఆగస్టస్ (ఔగుస్తు) కే ఇవ్వబడ్డాయి. వీడు 76 సం. చనిపోయేవరకు (క్రీస్తు శకం 14) రోమా సామ్రాజ్యాన్ని మధ్యధరా సముద్రం వరకు పరిపాలించాడు. ఈ రోజుల్లోనే రోమాసామ్రాజ్యంలో ముందెన్నడూలేని విధంగా శాంతి సమాధానాలు, ధనాభివృద్ధి, సంపదలు పెరిగాయి. అందుకే "సర్వలోకానికి" (అంటే రోమాసామ్రాజ్యం) ప్రజల సంఖ్య ఎంతో చూడాలని ప్రజాసంఖ్య వ్రాయవలసిందిగా ఆర్డర్ జారీచేసాడు. ఏదో ఒక్కసారి జరిగే కార్యక్రమం కాదు. ప్రతీ 14 సం॥ ఒకసారి ప్రతి ఒక్కరు ఈ ప్రజా సంఖ్యలో వ్రాయబడేవారు. ఇంతకు ముందు ప్రజాసంఖ్యల్లో పాలస్తీనా దేశ ప్రజల్ని లెక్కపెట్టే వారు కాదు!

రోమా సామ్రాజ్యపు మిలిటరీలో యూదులు సేవచేయనవసరం లేదు గనుక వారిని లెక్కపెట్టేవారు కాదు. ఇప్పుడైతే, ఈ మహాప్రజాసంఖ్యలో, రోమాసామ్రాజ్యపు అన్ని దేశాల వారు తప్పక నమోదు చేయించుకోవలసినదిగా ఆజ్ఞ జారీచేయబడింది. కుటుంబాలు, తెగలు, వంశం, గోత్రం ప్రకారం పూర్తి వివరాలు వ్రాయించుకోవల్సిందిగా ఆజ్ఞ. యుద్ధానికి పనికివచ్చే యవ్వనస్థులు, రోమాసామ్రాజ్యంలో నున్న ప్రతీ ఒక్క పౌరుడు, వ్యక్తి నమోదు చేయించుకోవలసిందే, అందుకే, యోసేపు యూదా ప్రాంతానికి చెందినవాడు గనుక, పితరుల స్వంత ఊరురావలసి వచ్చింది. 3వ వచనం చదవండి. ఆస్థిపాస్తులు, ఆదాయ వివరాలు రాయలేదు గాని, ప్రజా సంఖ్య అయిన తర్వాత ప్రతీ ఒక్కరు ఏ విధమైన పన్ను కట్టాలో నిర్ణయించబడింది. **మత్తయి 22:7.**

యూదులకైతే ఈ ప్రజాసంఖ్య తతంగమంతా మహారోత పుట్టించే కార్యక్రమంగా తయారైంది. రోమా సామ్రాజ్యం యూదుల్ని ఈ విధంగా అణగద్రొక్కడానికి సన్నాహం చేస్తుందనుకున్నారు. **2:2** కురేనియ క్రీస్తు పూర్వం 4 క్రీ.శ.4 మధ్యలో సిరియా దేశానికి గవర్నర్ గా పనిచేసివుంటాడు. క్రీ.శ. 12లో కూడా సిరియాదేశపు అధికారిగా పనిచేసాడు. ఈ లెక్క ప్రకారం యేసుక్రీస్తు జననం క్రీ.పూ.6- క్రీ.శ.4 మధ్యలోనే అయివుంటుంది. ఖచ్చితమైన సంవత్సరం తెలీదు. గాని ప్రజాసంఖ్యలో వ్రాయబడ్డారు గనుక అదే తిరుగులేని ఋజువు.

**2:3** గోత్రపు అసలైన స్థలం, పుట్టుక స్థలం. కుటుంబ యజమాని పేరు ముందు, తర్వాత భార్య, పిల్లల పేర్లు వ్రాస్తారు.

**2:4** యోసేపు మరియలిద్దరూ కూడా దావీదు వంశానికి చెందినవారే గనుక, దావీదు గోత్రమే గనుక నజరేతునుండి యూదయలోని బెత్లేహేము వెళ్ళవలసి వచ్చింది. భయంకర మైన, రోడ్డులేని, రాళ్ళమయమైన 70 మైళ్ల (112 కి.మి) ప్రయాణం. గాడిదమీద, నిండు చూలాలు! యోసేపు గాడిద కూడా, మరియను కాపాడుకుంటూ ప్రయాణం. "ఎక్కి" అన్న మాట తెలుగు బైబిల్‌లో లేదు. యెరూషలేము నజరేతుకంటే 1500 అడుగుల ఎత్తులో ఉంటుంది. ప్రయాణం ఇంకా కష్టం. పర్వత ప్రయాణం.

దావీదు ఊరు=దావీదు చిన్నప్పుడు పెరిగిన ఊరు. దీనికే సీయోను అను పేరు కూడా ఉంది.

బెత్లేహేము=రొట్టెల గృహము. తిండికి లోటులేని స్థలం. యెరూషలేముకి దక్షిణవైపు 5 మైళ్ళ దూరంలో భార్యగా ఉండడానికి చట్టప్రకారం ప్రధానం చేయబడింది. ఇది వివాహంలో ఒక ప్రాముఖ్యమైన భాగం. భార్యను వదలివేయడానికి వీలులేని చట్టం. హెబ్రూ ప్రజల్లో ప్రధానం అంటే వివాహమే. విడాకులు లేకుండా భార్యను వదలడానికి లేదు. యోసేపు మరియలు చట్టరీత్యా చేయవలసిన కార్యక్రమాలు, సంతకాలు, ప్రధానానికి, వివాహానికి మధ్యకాలం, వివాహ తేదీ, సమయం, వీరిద్దరి మధ్యలో ఉండవలసిన, ఉండకూడని సంబంధాలు మొదలైనవన్నీ ఈ ప్రధాన కాంట్రాక్టులో వివరంగా వ్రాయడం అయిపోయింది.

**2:5 మత్తయి 1:18-24** వరకు జరిగింది- యోసేపు ప్రధానం అయ్యిన తరువాత చట్టప్రకారం మరియను తన స్వంత గృహానికి తీసుకువెళ్ళాడు. వారు శరీరసంబంధాలు లేకుండానే ఉన్నారు. అంటే ప్రధానమే ప్రస్తుతం అమలులో ఉందన్నమాట. ఈ చట్ట ప్రకారం మాత్రమే ఇద్దరు కలసి ప్రయాణం చేయవచ్చును.

**2:7** రిబ్బన్ లాంటి గుడ్డలతో, చేతులు, కాళ్ళు, ముఖం, శరీరం అంతా గట్టిగా చుట్టేస్తారు. గాలితగలకుండా,

లేతశరీరానికి ఏమాత్రం దెబ్బలు, గాయాలు తగలకుండా, బిడ్డ తన గోళ్ళతో తానే కళ్లు పొడుచుకోడం, గోక్కోడం, మొదలైనవి చేయకుండా వ్రేళ్ళు కూడా చుట్టేస్తారు. కళ్ళు మాత్రం కనబడుతూ ఉంటాయి. ఇలా చుట్టివేయడం వల్ల శరీరం, కండలు, నరాలు, అవయువాలు బలాన్ని, శక్తిని పుంజుకుంటాయని నమ్మకం. ఈ రోజుల్లో కూడా తూర్పుదేశాల్లో (మనదేశంలో) ఈ విధంగానే చేస్తారు!. ఈ విధంగా చేయకపోతే అది పేదరికాన్ని గుర్తు, తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి గుర్తు!.



పశువుల తొట్టె= పశువులకు గడ్డి, ఆకులు మొదలైనవి పెట్టడానికి వాడే తొట్టె. అందుకే యేసుక్రీస్తు పశువులశాలలో పుట్టాడని అనుకుంటాము కాని పశువులశాలలోనే పుట్టాడని బైబిల్లో ఎక్కడా లేదు. పూర్వకాల చరిత్ర చూసినట్లయితే-అది పశువుల్ని ఉంటే ఒక చిన్ని గుహ. సత్రంలో మాత్రం స్థలం లేదు.

**తన తొలిచూలి** = యోసేపుతో శరీరసంబంధం లేకుండా అని అర్థం. **మత్తయి 1:16** చూడండి. యాకోబు యోసేపును కన్నాడు గాని యోసేపు యేసును కనలేదు. మనమందరం తండ్రులచేత కనబడ్డాము. తండ్రివలన పుట్టాము. తల్లిదండ్రుల శరీర సంబంధం వల్ల పుట్టినవారము. కాని ఇక్కడ "మరియ యందు" క్రీస్తు అనబడిన యేసు పుట్టాడు. కనుక క్రీస్తు పురుష సంతానం కాదు. ఆయన స్త్రీ సంతానం. **ఆదికాండము 3:15** లో ఆమె సంతానము=యేసుక్రీస్తు!

**తొలిచూలి** అంటే మొట్టమొదటి అని అర్థం, అంటే ఆ తర్వాత మరియకు ఇంకా పిల్లలు పుట్టారన్నమాట. మరియ తన జీవితం అంతా కన్యగానే ఉండిపోయిందన్న బోధలు బుద్ధిహీనమైనవే. ఆమెకు కనీసం 4 గురు కుమారులు (యేసు క్రీస్తు కాకుండా) 3 గురు కుమార్తెలు పుట్టిఉంటారని చరిత్ర.

**2:8** యెరూషలేము దేవాలయములో బలి ఇవ్వడం కోసం అవసరమయ్యే గొఱ్ఱెలు ఇక్కడ మేపబడుతూ ఉంటాయి. చుట్టుప్రక్కలనున్న కొండలు లోయల్లో పచ్చనిగడ్డి, మొక్కలు బాగా దొరుకుతాయి. ఈ గొఱ్ఱెలకాపరులు రాత్రి పగలు, సంవత్సరమంతా మేపుతూనే ఉంటారు. సాధారణంగా, శీతాకాలమైతే చలి బాగా ఉంటుంది గనుక, రాత్రులు గొఱ్ఱెల్ని బయట ఉంచరు. ఈ కాపరులు రాత్రివేళ పొలంలో ఉన్నారు గాని మేపడం లేదు. కాచుకుంటున్నారు. ఒకవేళ అది శీతలకాలం అయితే మాత్రం గొఱ్ఱెలు దొడ్డిలో ఉండిఉంటాయి. అక్టోబర్ నుండి ఫిబ్రవరి వరకు గొర్రెల్ని బయట ఉంచరు. గొర్రెలు బయటే ఉన్నాయంటే అది శీతాకాలం కాదన్నమాట. అయితే క్రీస్తు శీతాకాలంలో పుట్టలేదన్న మాట! పస్కాపండుగ అయిన తర్వాత, మిగిలిన గొర్రెలనన్నిటిని మొదటి వర్షం వచ్చేవరకు (అంటే అక్టోబర్, నవంబర్ నెలల్లో) గొర్రెల్ని బయటనే ఉంచుతారు. ఏది ఏమైనా, క్రీస్తు పుట్టిన తేదీలు 136 ఉన్నాయి! దావీదు కూడా ఇక్కడే తన తండ్రి గొర్రెల్ని కాచేవాడు, సింహాన్ని, ఎలుగుబంటిని చంపింది ఇక్కడే.

**2:9** షెకీనా=దేవుని మహిమ=దేవుని సన్నిధి.

దేవదూతకాదు, దేవుడే అక్కడ నిలబడ్డాడు. మహాసంతోషకరమైన సువార్తను మీకు ప్రకటించుచున్నాను. మొట్టమొదటి సువార్తికుడు యెహోవా దేవుడే, మనం ఆయనతోటి జతపనివారము. ప్రతి క్రైస్థవుడు చేయవలసిన పని, ఉద్యోగం, వ్యాపారం, బాధ్యత యిదే.

"నేడు" "ఈ దినమే" "ఈ రోజే" అంటే చరిత్రలో క్రీస్తు పుట్టిన ఒక దినము ఉందన్నమాట! ఇది దేవుడు పుట్టినరోజు కాదు. దేవుని కుమారుడైన క్రీస్తు పుట్టిన రోజు. క్రిస్మస్ ప్రత్యేకత ఏమిటంటే క్రీస్తు నరావతారమెత్తడం. దైవత్వాన్ని చూపించుకోడానికి కాదు. నరునిగా పుట్టి నరునికి తన జీవాన్నియివ్వడం కోసం. మనిషితో మనిషిగా! ఇది దేవుడు క్రీస్తు ద్వారా ఇచ్చిన రక్షణ! ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యం చేస్తే దేవుడు ఊరుకోడు! జాగ్రత్త!.

- ☑ ఎవరి హృదయంలో అయితే క్రిస్మస్ ఉండదో వాడే నిజమైన గ్రుడ్డివాడు. **-హెలెన్ కెల్లర్.**
- ☑ హృదయంలో లేని క్రిస్మస్, క్రిస్మస్ చెట్టు క్రింద కనబడదు. **- రోయ్ స్మిత్**
- ☑ మనం ఎప్పుడూ ఒంటరిగా ఉండము-అదే క్రిస్మస్ శుభసందేశం!. **- టేలర్ కాల్ట్‌వెల్**
- ☑ కొన్ని శతాబ్దాలుగా చేతితోనే క్రిస్మస్ కార్డులు తయారుచేసి, శుభసందేశాన్ని కూడా చేత్తోనే వ్రాసి, చేత్తోగాని, పోస్ట్‌లో గాని పంపేవారు. కాని మొట్టమొదటిసారిగా, 1843 లో ప్రింట్ చేసిన కార్డులు, పోస్ట్‌లోనే పంపడం జరిగింది. ఆ మొదటి కార్డు మీద "A Merry Christmas and a Happy New Year to you" అని వ్రాసారు.
- ☑ ఈనాటికి వందలకోట్లు కార్డులు, రకరకాల శుభసందేశాలలో పంపబడుతూ ఉన్నాయి. ఈ శుభాకాంక్షలు ఎక్కువగా విక్టోరియా యుగంలో కవులచేత వ్రాయబడినవే.
- ☑ క్రైస్తవులకు "క్రిస్మస్", యూదులకు "హనుక్కా".

## జాతీయ, అంతర్జాతీయ క్రైస్తవ డైరెక్టరీలు

2011 డిశంబర్-2012 జనవరి రేట్లు ఒక్క కాపీ రూ.125 /-. 2 కలిపి రూ.200 /-, 5 కాపీలు రూ. 450 /-, 10 కాపీలు రూ. 850 /- . రిజిస్ట్రేషన్ ఖర్చులతో సహా ఇంకా ఎక్కువ కాపీలు కావలసిన వారు సంప్రదించండి :

## దేవుని సేవలో ఉన్న పేదవారికి

దేవునిసేవకు, సాంఘికసేవకు సంబంధించిన కంప్యూటర్ పనులు, ఈమెయిల్ ఐడీలు, ఇండియాలో/ఇతర దేశాల వారికి సమాచారం అందించడం, సంస్థ పత్రిక/ న్యూస్ లెటర్ మొదలుపెట్టడం మొదలగు పనులు చేయాలనుకునేవారు సంప్రదించండి :

**SIMON DANNIE** : 1-310/28, MuraliKonda, Bommuru-533124, E.G.Dist., A.P.
Ph:9247181897, spdannie@yahoo.com

## క్రిస్మస్ పండుగ ఖర్చులు !

ప్రియమైన క్రైస్తవ విశ్వాసులారా, పండుగ సందర్భంగా, బట్టలు, పిండివంటలు, బంధువులు, ప్రయాణాలు, క్రొత్త వస్తువులు, ఇంటి రిపేర్ పనులు మొదలగు వాటిమీద విపరీతంగా డబ్బులు ఖర్చుపెట్టడం మానేయండి. అనేకమంది నిరుపేదలు మీ ఇంటి చుట్టుప్రక్కలే ఉంటారు. కొంచెం గమనించండి. వారిలో మన ప్రభువు కూడా ఉంటారు. అలాగే గ్రీన్‌వ్యాలీ సంస్థకు కూడా చిన్న కానుక పంపడం మరచిపోకండి!

– మీ కొరకు ప్రార్థించే । పాస్టర్ పి.బి.తుకారామ్ కుటుంబం




రిజిస్ట్రేషన్ కొరకు రూ. 50/- (మాత్రమే)

పూర్తి సమయం సేవలో ఉన్న సంఘ కాపరులకు, సువార్తీకులకు రూ. 200/– ఒకవైపు ప్రయాణ ఖర్చులకు ఇవ్వబడును. **వివరాలకు ఫోన్: 0891-2796180.**

## COURSES OFFERED :

DIPLOMA IN MISSIOLOGY : $10^{th}$ pass | Two years
BACHELOR OF THEOLOGY : $12^{th}$ pass | Three years
Accredited with Asia Theological Association (ATA)

# Special & Blessed CHRISTMAS

ఇమ్మానుయేల్ అన్నయ్య | Children Missionary | 9966358263




**ప్రియమైన చిన్నారులారా! బాగున్నారా!! ఆనందంగా ఉన్నారు కదా!** నాకు తెలుసు మీరందరు సంతోషంగా ఉన్నారనీ. ఎందుకంటే క్రిస్మస్ మాసం వచ్చేసింది కదా!. చర్చిలో డాన్స్‌లు, స్కిట్స్ కూడా ప్రాక్టీసు చేస్తున్నారా! ఇంకా ఎలాంటి బట్టలు కొనాలనీ, ఏం గిఫ్ట్స్ కొనాలనీ ఆలోచిస్తున్నారా! సరే...సరే..మీకందరికి MERRY CHRISTMAS మరియు HAPPY NEW YEAR. మరి క్రిస్మస్ సందర్భంగా ఒక కమ్మని కథ చెబుతాను వినండి...

ఓసారి.. మీలాగా ఒక బాబు క్రిస్మస్ కోసం మంచి డ్రస్సులు కొనమని తన మమ్మీ, డాడీతో చెప్పాడు. ఆ బాబు పేరు టామ్. ఒకరోజు ఖాళీ సమయంలో తన పేరెంట్స్‌తో కలసి షాపింగ్‌కు వెళ్ళాడు. తనకు నచ్చిన బాగా ఇష్టమైన రెండు జతలు కొనిపించుకున్నాడు. ఇంకా క్రిస్మస్‌కి రెండు వారాలు ఉన్నాయి. తను ఎలాంటి బట్టలు కొనుకున్నాడో తన ఫ్రెండ్స్‌కి, ఇంటిప్రక్కలవారికి చెబుతున్నాడు. అంతేకాక సండేస్కూల్ ఫ్రెండ్స్‌కి కూడ చెప్పాడు.

క్రిస్మస్ పండుగ రానే వచ్చింది. టామ్‌కి క్రిస్టమస్ అంటే చాలా ఇష్టం. ఎందుకంటే క్రొత్త బట్టలు వేసుకుంటారు. అమ్మయితే రకరకాల పిండివంటలు చేస్తుంది. క్రిస్మస్ ట్రీ, స్టార్, లైటింగ్స్, కారల్స్, అబ్బో ఎంత సంతోషమో. పిల్లలూ! మీకు కూడా చాలా ఇష్టం కదా!

టామ్ అయితే చాలా సంతోషంగా ఉన్నాడు. అసలు రాత్రి సరిగ్గా నిద్రపోలేదు. ఉదయాన్నే లేచి తలంటు పోసుకొని క్రొత్త డ్రస్ వేసుకున్నాడు. అందరికి చూపిస్తున్నాడు. చర్చి సమయానికి చర్చికి వెళ్ళాడు. తల్లిదండ్రులతో సంతోషంగా చర్చికి వెళ్ళిన టామ్ చర్చిలో ఒక బాబును చూసి ఆశ్చర్యపోయాడు. ఎందుకో తెలుసా! ఆ బాబు ఎంతో పేదవాడు, చాలా పాత బట్టలు వేసుకొని ఆ చర్చికి వచ్చాడు. అది చాలా పెద్ద చర్చి, చాలా మంది అక్కడికి వచ్చారు. పది ఏళ్ళ వయస్సున్న ఆ టామ్ చాలా బాధపడిపోతున్నాడు. ఇంతలో మమ్మీ దగ్గరికి వెళ్ళి, మమ్మీ..మమ్మీ ఆ బాబు చూడు ఎంత పాత బట్టలు వేసుకున్నాడో, మమ్మీ నా బట్టలు అతనికి సరిపోతాయనుకుంటాను. నా దగ్గర ఇంకో జత ఉందిగా అది ఇస్తాను మమ్మీ ప్లీజ్ అని బ్రతిమాలుకున్నాడు. సరేరా.. అని వాళ్ళ మమ్మీ చెప్పగానే ఇంటికి వెళ్ళి తన దగ్గర ఉన్న, ఎంతో ఇష్టముతో కొనుకొనిన డ్రస్‌ని తీసుకొనివచ్చి ఆ బాబుకి ఇచ్చాడు. ఆ బాబు వాళ్ళ మమ్మీ అతనికి ఆ డ్రస్ వేసింది. టామ్‌కి ఇంతకుముందుకంటే ఇప్పుడే చాలా సంతోషంగా ఉంది.

చూసారా పిల్లలూ! క్రిస్మస్ పండుగ అంటే ఏదో మనకు మనముగా క్రొత్త క్రొత్త బట్టలు వేసుకొని, రకరకాల పిండివంటలు చేసుకొని తినటంకాదు. క్రిస్మస్ అంటే యేసయ్య మన జీవితంలో జన్మించాలి. జన్మించడం అంటే యేసయ్యను మన హృదయంలోకి ఆహ్వానించాలి. పేదవారికి నీకున్న దానిలోనుండి సహాయం చేయాలి. అదే నిజమైన క్రిస్మస్. మరి మీరు ఈ క్రిస్మస్ పండుగకి పేదవారికి బట్టలు పంచడం, ఆ రోజు వారికి కడుపునిండా భోజనం పెట్టడం లాంటి పనులు చేయండి దేవుని నుండి ఆశీర్వాదాలు పొందండి.

మీకు కలిగిన దానిలోనుండి ఇలా చేస్తారు కదూ! ఈ క్రిస్మస్ మీ జీవితంలో ఒక స్పెషల్ క్రిస్మస్ (SPECIAL CHRISTMAS) గాను, బ్లెస్‌డ్ క్రిస్మస్ (BLESSED CHRISTMAS) గాను ఉండాలనీ ఆశిస్తూ... దేవుడు ఈ క్రిస్మస్‌కి మీకు సమృద్ధిని అనుగ్రహించును గాక! GOD BLESS YOU !!!

*** మరల వచ్చే సంచికలో కలుసుకుందాం !!! ***




# 2012 కేలండర్స్


**6 పేజీలు కలిగిన 2012 కేలండర్స్ ...**

1 కాపీ - Rs. 70 /- (Including Postal Charges)

10 కాపీలు - Rs. 625 /- (Including Postal Charges)

25 కాపీలు - Rs. 1400 /- (Including Postal Charges)

మరిన్ని వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరు.

Ph : +91-9866787557


## ప్రతీనెలా ....

**గ్రీన్‌వ్యాలీ** పత్రికలో మీ ప్రకటనలు ప్రకటించడమే ఈ పత్రికను పోషించినట్లు! పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం, జ్ఞాపకార్థ కార్యక్రమములు, పండుగ శుభాకాంక్షలు మొదలగు ప్రకటనలు పంపి, ఈ పత్రిక ఎదుగుదలకు, పోషణకు సహకారం అందించండి.

- ఎడిటర్



*"నా ప్రాణమా! ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము"*



*ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్తమైన వారలారా !. నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును.* (మత్తయి 11:28)

మీకు ఎటువంటి సమస్యలు / దురలవాట్లు ఉన్నా, ఆర్థిక , అనారోగ్యం, కుటుంబ, కోర్టు, సైతాను శక్తులచే పీడింపబడుచున్న వారు.. మాకు తెలియజేయండి. మీ కొరకు ఎల్లప్పుడు మా ప్రార్థన యోధులు, మేము ప్రార్థించడానికి 24 గంటలూ సిద్ధంగా ఉంటాము.

ఇంకెందుకు ఆలస్యం పై సమస్యల విడుదలకై వెంటనే లెటర్ / ఫోన్ / ఎస్.ఎం.ఎస్ / ఈ-మెయిల్ ద్వారా తెలియజేయండి!

E-mail: gvm_vizag@yahoo.co.in,

Ph : 9866 787 557, 0891-2500307



## స్తుతించండి

1. ఎస్. జయమణి విలాస్ కుమార్ గారికి ఇచ్చిన ఆరోగ్యాన్ని బట్టి దేవుని స్తుతించండి.
2. సహో॥ లక్ష్మి జీవమణి, సహో॥ సూర్యకాంతమ్మ, సహో॥ డి.హేమలతమ్మ (శ్రీకాకుళం) గార్లకు ఇచ్చిన మంచి ఆరోగ్యాన్ని బట్టి దేవుని స్తుతించండి.
3. జి.శ్యామ్ ప్రసాద్, జి. శ్రీనివాస్, కింజరపు. ఆనందరావు గార్ల గృహప్రవేశాలు జయకరంగా జరిగించిన దేవుని స్తుతించండి.

## ప్రార్థించండి

1. సహో॥ ముంతాజ్, విజయలక్ష్మి, వాణి గార్లకు దేవుడు సంతానం దయచేయులాగున.
2. ఆచార్య. పల్లంశెట్టి (ఎ.యు) గారి ఉన్నత పదవి కొరకు దేవుని విజయం అనుగ్రహించులాగున.
3. శ్రీమతి మాధురి సత్యనారాయణ రాజు గారి విదేశీ ప్రయాణం కొరకు ప్రార్థన చేయండి.
4. బాబు అంకిత్ కిషోర్, సిస్టర్ హిమబిందు, కిషోర్ గారి కుటుంబము కొరకు ప్రార్థించండి.
5. సిస్టర్ అనూరాధ, భాగ్యలక్ష్మి, సహో॥ రాకేష్ రాజ్ (మద్రాస్), జయరాజ్ గారు, ఉషాంజలి, శ్యామ్ ప్రసాద్ గారు, రాణి రాజశేఖర్, సుధాకర్, లీలమ్మ, రత్నమణి గార్ల ఆరోగ్యముల కొరకు.
6. సహో॥ లక్ష్మి జీవమణి (ప॥గో॥జిల్లా), సహో॥ డి.హేమలతమ్మ (శ్రీకాకుళం), లిల్లీ, సరిత, ఎల్. అనూష, ఆశీర్వాదం, సహో॥ సూర్యకాంతమ్మ గార్లకు ఇంకా మంచి ఆరోగ్యము కొరకు.
7. సిస్టర్ స్వర్ణలత కుటుంబం కొరకు, వారి బిడ్డల చదువుల కొరకు, సొంత ఇంటి కొరకు.
8. సంఘము ఐక్యత, ఆత్మల రక్షణ మరియు అభివృద్ధి కొరకు.
9. చంద్రరాజు, ప్రేమ్‌చంద్ గార్ల వ్యాపార అభివృద్ధి కొరకు మరియు మంచి ఆరోగ్యం కొరకు.
10. శైలేస్‌రావు, డేవిడ్ యేసుపాదం, మేరీ పాల్ గార్ల సంపూర్ణ ఆరోగ్యం కొరకు.
11. శ్రీమతి శ్రీలత కిషోర్ గారి ఆరోగ్యము, ఆర్థిక సమస్యలను అధిగమించునట్లు మరియు వారి బిడ్డలు చదువు కొరకును, మంచి ఉద్యోగం కొరకును ప్రార్థించండి.
12. **మలేషియా, సింగపూర్ దేశాలలో జరుగుతున్న తెలుగు పరిచర్యల కొరకు ప్రార్థించండి.**
13. సహో॥ సంజయ్‌కుమార్, పద్మల ఆరోగ్యము కొరకు ప్రార్థన చెయ్యండి.
14. గ్రీన్ వ్యాలీ సంఘ యౌవ్వనస్థుల వివాహాల కొరకు ప్రార్థన చెయ్యండి.
15. బైబిల్ కాలేజీలలో చదువుతున్న విధ్యార్థుల కొరకు, వారి అవసరతలు తీర్చబడులాగున ప్రార్థన చెయ్యండి.
16. పి.వీరమ్మ M/o.స్వర్ణలత నాల్గవ వర్థంతి. వీరి కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థించండి.

**గ్రీన్‌వ్యాలీ** ఆధ్యాత్మిక మాస పత్రిక ప్రకటన వివరాలు

**1/4 పేజీ - రూ.300/- 1/2 పేజీ - రూ. 600/-**

**ఫుల్ పేజీ - రూ. 1000/-**

**మరియు సామాన్య జనన, మరణ, వివాహ వార్తలు రూ.200**

ప్రస్తుతం ఈ నామకార్థ రేట్లను మనసులో వుంచుకొని మీ కుటుంబ, వ్యక్తిగత, వ్యాపార ప్రకటనలు పత్రికకు పంపించి ఈ పత్రిక నిత్యం నడిపించడానికి మీ సహకారం అందించాల్సిందిగా క్రీస్తు ప్రేమలో మిమ్మలను కోరుతున్నాము. ప్రకటనలతో సంబంధం లేకుండా **సంవత్సరమంతా పత్రికను పోస్టు ద్వారా పొందగోరువారు కనీసం రూ.200/-** లను ఎం.ఒ. ద్వారా పొంది పంపవచ్చు. - కృతజ్ఞతతో ***మీ ప్రతికా సంపాదకుడు***

# జన్మదిన శుభాకాంక్షలు


రూపేష్


శ్రీమతి లక్ష్మీ కాంతం సుధాకర్


అరవింద్ కన్న


వినోద్ కన్న

## 2011 సం॥లో గ్రీన్‌వ్యాలీ సంఘంలో గృహప్రవేశాలు చేసిన కొన్ని దృశ్యాలు..



## 2011 సం॥లో గ్రీన్‌వ్యాలీ సంఘమునకు విచ్చేసిన ప్రముఖులు/పెద్దలు/ముఖ్యులు మరియు జరిగిన కార్యక్రమాల చిత్రమాలిక



వీరికొరకు, వీరి కుటుంబాల పరిచర్యల కొరకు ప్రార్థిస్తున్నాము. గ్రీన్‌వ్యాలీ చర్చి

## 2011 సం॥లో గ్రీన్‌వ్యాలీ సంఘమునకు దేవుడు చేసిన కొన్ని కార్యాలు



సంజయ్ కుమార్ కుటుంబం **నూతన స్టవ్** బహుకరించుట..



సహో॥ సరోజమ్మ **నూతన ప్రింటర్** బహుకరించుట..



సహో॥ ఆదిబాబు గారి కుటుంబం **నూతన పాత్రలు** బహుకరించుట..




జి. శ్యామ్ ప్రసాద్ గారి కుటుంబము **నూతన వాయిద్య పరికరము (కీబోర్డు)** బహుకరించుట..



సహో॥ రమాదేవి గారి కుటుంబం 2 సౌండ్ బాక్స్‌లు బహుకరించుట..



సహో॥ సింగ్‌జీ గారి కుటుంబం కెమెరా స్టాండ్ బహుకరించుట..

# PPF THANKS GIVING MEETING



**డిశంబర్ 06, 2011 :** P.P.F వారి 7వ వార్షికోత్సవం ఆహ్వానము మేరకు విశాఖపట్నం I.P.C. చర్చి, గొల్లలపాలెం లో అపో॥ రెవ॥ గొల్లపల్లి మోజెస్ చౌదరి గారు (హైదరాబాద్) నుండి వచ్చి, వాక్యపరిచర్య చేసినారు. ఈ కార్యక్రమానికి P.P.F ఆధ్వర్యంలో జరిపింపబడింది. అధ్యక్షులు రెవ॥ దానియేలు గారు, దైవజనులు శ్యామ్ మాధ్యూస్ గారు, రెవ॥ మాదె విజయకుమార్ గారి ఆధ్వర్యంలో జరువబడింది. ఈ కార్యక్రమాన్ని P.P.F కార్యవర్గం వారు, విశ్వాసులు విచ్చేసి జయప్రదం చేసినారు.

అపో॥ రెవ॥ మోజెస్ చౌదరి గారి యొక్క వాక్యపరిచర్యకు అనేక మంది స్పందించి, ప్రభువులో ఆనందించారు. కొంత మంది సేవకులకు నూతన వస్త్రాలు, పరిచర్య కు ఉపయోగపడే కొన్ని విలువైన బహుమతులు కానుకగా అందించారు. ఇంకా ప్రతీనెల మొదటి మంగళవారం జరిగే P.P.F మీటింగ్ లో ప్రతీ సేవకుడు పాల్గొనాలని దైవజనులు శ్యామ్ మాధ్యూస్ గారు అనేకమంది సేవకులను ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమం అనంతరం అందరూ ప్రేమ విందులో పాల్గొనిరి.

## PENTECOSTAL PASTORS FELLOWSHIP

News

# నిజ క్రైస్తవుడు
# THE TRUE CHRISTIAN

రెవ.డా॥. కె. బెంజమిన్,
డి.యస్.పి. (రిటైర్డ్),
విశాఖపట్నం.



## 2. క్రైస్తవులు – అర్హతలు, గుణగుణాలు

## QUALIFICATIONS AND CHARACTERISTICS OF CHRISTIANS

(గత సంచిక తరువాయి భాగం.....)



### " క్రైస్తవునిగా జీవించడానికి బైబిలు ద్వారా చెప్పబడిన అర్హతలు "

**21.** క్రైస్తవుడు దైవమనస్సు, క్రీస్తు మనస్సు, అణకువ గల మనస్సు, నిష్కపటమైన మనస్సు, విధేయత గల మనస్సు, సహించే మనస్సు, రూపాంతర మనస్సు, నిజాయితీ గల మనస్సు, క్షమాబుద్ధి, ప్రేమించే బుద్ధి కలిగి ఉండాలి. ఇట్టివారు మంచి ప్రవర్తన కలిగి ఎదుటి వారితో సోదర ప్రేమ కలిగి, వారి కష్టనష్టాలలో చేదోడు వాదోడుగా ఉంటాడు. **ఫిలిప్పీ 2:5.**

**22.** క్రమముగా సంఘ ఆరాధనలలో పాలు పంచుకొనవలెను. **హెబ్రీ 10:11.**

**23.** ప్రభువు బల్లలో పాలిభాగస్తులగునప్పుడు, ఆయన మరణమును, జ్ఞాపకము చేసుకొనవలెను. **లూకా 22:14-20.**

**24.** దేవుడు ఇస్సాకును బలికోరగా అబ్రాహాము బలియిచ్చుటకు సిద్ధపడినప్పుడు. ఇస్సాకు తన తండ్రికి ఎదురు చెప్పలేదు. ఇంత వినయశీలుడైన ఇస్సాకు తన నడిచిన మార్గంలోనే నడుస్తూ దేవునికి వినయుడై జీవించెను. **ఆది॥ 22:6-9.**

**25.** నీవు న్యాయం తప్పి తీర్పు తీర్చకూడదు. పక్షపాతంగా తీర్పు చేయకూడదు. లంచం పుచ్చుకొనకూడదు. ఎందుకనగా లంచం జ్ఞానుల కన్నులకు గ్రుడ్డితనం కలుగచేయును, నీతిమంతుల మాటలకు అపార్థము పుట్టించును. నీవు జీవించి నీ దేవుడైన యెహోవా నీకిచ్చు దేశమును స్వాధీనపరచుకొనునట్లు కేవలం న్యాయమునే అనుసరించి నడుచుకొనవలెను.
**ద్వితీ॥ 16:19,20.**

అణకువ, విధేయత, నమ్రత, సాత్వికం క్రైస్తవుని సామాన్యమైన జీవితానికి (Simple Life) నిదర్శనం. యేసుక్రీస్తువారు తన్ను తాను తగ్గించుకొని మన కొరకు సిలువలో అర్పించుకున్న విషయాన్ని గుర్తుచేసుకోవాలి. ప్రపంచములో ఉన్న ధనవంతులైన క్రైస్తవులు, వారి జీవిత విధానాన్ని మార్చుకొని, సామాన్య జీవనశైలికి అలవడుతారు. క్రైస్తవుడు వెలుగు బిడ్డగాను, ఉప్పువలెను ఉండాలని బైబిలు నొక్కి చెప్పిన సంగతి విదితమే గదా!. చాలామంది క్రైస్తవులు వారికున్న ఆస్థి, అంతస్థులను బట్టి విలువైన సమయాన్ని లౌకికమైన, అస్థిరమైన ఆనందహేళలలో మునిగి వృధాగా తమ జీవితాలను వెళ్ళబుచ్చుతున్నారనడానికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. ధనవంతుడు తనకున్న ఆస్థి, అంతస్థు విడిచి దేవుడు పిలువగానే ఆ రాత్రికి రాత్రే ప్రాణము విడిచిన సంగతి అందరికి తెలిసిన విషయమే. కాని అట్టి జీవితం దేవుని రాజ్యము యొక్కయు, క్రీస్తుయేసు యొక్కయు నియమావళికి చాలా విరుద్ధమని తెలిసుకోవాలి. **మత్తయి 26:36-38,**

**లూకా 2:51, మత్తయి 17:27, హెబ్రీ 5:3, 10:5-10, 1 సమూ॥ 15:22, రోమా 1:5, 1 కొరింథీ 9:12, ఎఫెసీ 4:13.**

గర్విష్టులు, అవిధేయులు, భక్తిహీనులు, జీవముగల దేవుని సన్నిధిలో తమ్మునుతాము తగ్గించుకోవాలి. అలా తగ్గించుకుంటే వారు దేవుని కృపను పొందుదురు. క్రైస్తవులు ఒకరినొకరు సహించుకొని సంపూర్ణ వినయముతోను సాత్వీకముతోను నడుచుకొనవలెను. కాబట్టి మీరు సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యము కాపాడుకొనుట యందు శ్రద్ధ కలిగినవారై ప్రేమతో ఒకరినొకడు సహించుచు మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వీకముతోను నడుచుకొనువలెను. **ఎఫెసీ 4:1-3.**

**క్రైస్తవుడు క్రీస్తును గురించి జీవించాలి**

నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే చావైతే లాభము. అయినను శరీరముతో నేను జీవించుటయే నాకున్న పనికి ఫలసాధనమైనయెడల నేనేమి కోరుకొందునో నాకు తోచుటలేదు. ఈ రెంటి మధ్యను యిరుకున పడియున్నాను. నేను వెడలిపోయి క్రీస్తుతో కూడ ఉండవలెనని నాకు ఆశ ఉన్నది. అది నాకు మేలు. **ఫిలిప్పీ 1:21-23**

*** * * తరువాయి భాగం వచ్చే సంచికలో .... * * ***

**వచ్చే సంచికలో....'రక్షణానుభవము' (SALVATION EXPERIENCE)....**

**A New Episode...**








**LATE JAYA LAKSHMI,**
**DOB:09-12-1976, DOD:24-12-2001**

# 11వ వర్ధంతి

**కుమారి! జయలక్ష్మి, నీవు మరణించి నేటికి 11 సం॥లు గడిచినా.. అవి మాకు నిన్నటి వలె ఉన్నాయి. ఇప్పటికినీ నీ జ్ఞాపకాలు మాలో మెదిలుతూనే ఉన్నాయి. నీ ప్రేమ మరువలేనిది.**

**తల్లిదండ్రులు**
**శ్రీమతి కృష్ణవేణి, రాజారెడ్డి - విశాఖపట్నం.**

# THE 3 GIFTS

P.STEPHEN
| GVM Youth



**Hi! Friends ...**

**This Article is about the "3 GIFTS** *given by the* **3 WISE MEN"**

**W**hen Wise men from the east, called Magi, came to Jerusalem in search of Jesus. The wise men first visited Herod, who was king over Judea. They told Herod they sought the king of the Jews, whose star they had seen.

Intending to kill this new king, Herod lied by saying he wanted to worship the child. Herod asked the men to report to him when they found Jesus.

**Three gifts :** The wise men found Jesus and Mary at Bethlehem in a house. They worshipped Jesus, and offered 3 gifts

**1.Gold  2. Frankincense  3. Myrrh**

We do not know how many wise men there were. We do know that there were three presents brought foreshadowing the future for Jesus. Gold represented that Jesus would be a king, frankincense, an aromatic gum from trees, used in worship among other uses, and myrrh, an aromatic resin which would later be used to anoint Jesus' body after the crucifixion. In detail the above things are explained..

**1. Gold :** Gold is the first, and most frequently mentioned metal in the Bible, as at Genesis 2:11.

From the beginning, it has been a noble metal, highly valued for its weight, rarity, durable non tarnishing luster, shimmering beauty, ductility, and malleability. A number of Old Testament Hebrew terms refer the gold,. They are used as reference to ornaments, coins, and gold in general.

**2. Frankincense :** Frankincense and myrrh are both resins ... dried tree sap... that come from trees of the genus Boswellia (frankincense) and Commiphora (myrrh), which are commonly found in northern Africa and the Middle East. Frankincense and myrrh have always been used to create incense, a substance you burn to create pleasing aromas.

The sap from these two trees is collected in a similar way that people collect rubber-tree sap or pine-tree sap. Cutting the tree's bark causes the sap to flow out of the cut. It's allowed to dry on the tree, and then it's collected.

Frankincense is obtained from trees of the genus Boswellia found in Somalia and Saudi Arabia. The trees grow on the rocky coast; the youngest trees furnish the most valuable sap.

The milk-like juice runs from a cut made in the bark and is allowed to harden.



After about three months the sap dries into yellowish 'tears'. These clear globules are scraped off. Frankincense is mixed with spices, seeds and roots to create different aromas.

Traditionally, you burn a powdered form of the incense with charcoal in a censer or on a small stand.

**3.Myrrh :** Commiphora is a shrub or small tree found in the desert areas of North Africa (primarily Somalia) and the Red Sea shores of Saudi Arabia. It grows up to 3 m tall and has tough, knotted branches. The sap, or resin, is a pale yellow liquid, and it flows slowly from cuts in the bark. After it dries it is collected in reddish-brown irregular lumps. The word myrrh means 'bitter' in Arabic. Myrhh has been used for ages as an ingredient in incense, beauty treatments, and perfumes. it also makes a good glue. Writings from 2,700 years ago describe how myrrh was also used for embalming.Because the demand for myrhh eventually became so high, and because its supply was limited, myrrh became as valuable as gold.

An angel warned the men not to return to Herod. So they left for their own country. Return to Nazareth

Herod died in the spring of 4 BC. An angel appeared to Joseph in a dream, and told him to return to Israel. So Joseph brought his family out of Egypt, and settled in Nazareth.

**Did you know?**

. Wise men worshipped Jesus in a house, not at the manger, as is commonly depicted.

. Frankincense is a resin that is burned for its aroma.

. Myrrh was used for incense, perfume, and medicine.

Insight God blesses the faithful, even through adversity. Consider the wise men's gifts. They may have been sold to sustain Joseph's family while in Egypt. **Read Matthew 2:1-23 then you can know more about this...**

*Thank You All for reading this Article and giving me reply.*

*** **MAY GOD BLESS YOU & YOUR FAMILIES** ***




సహో॥ కె. డేవిడ్ రాజ్
గారికి
వివాహ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
గ్రీన్‌వ్యాలీ మినిస్ట్రీస్,
విశాఖపట్నం.

# దేవుని జతపనివారు- యేసు స్నేహితులు

పాస్టర్. జాన్ పీటర్ | 9885247526



.... గత సంచిక తరువాయి భాగం.

ఆ మాధుర్యములో అనగా దేవునితో జతపనిలో ప్రభువు యొక్క విరోధుల నుండి వచ్చు శ్రమలు, హింసలు, నిందలు, బాధలు, అవమానములు మరియు హతసాక్షి మరణము, మరియు ప్రభువు ద్వారా వచ్చు శ్రమలు అంతర్గత భాగమైయున్నవి. తండ్రియైన దేవునితో జతపనివాడైన యేసు కూడా వాటన్నిటిని అనుభవించి మనకు మాదిరి ఉంచియున్నాడన్నది లేఖనసాక్ష్యము మరియు చారిత్రక సాక్ష్యము. "క్రీస్తు కూడా మీ కొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను... ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు, ఆయన శ్రమపెట్టబడియు బెదిరింపక, న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్ను తాను అప్పగించుకొనెను." ***1 పేతురు 2:21-23.*** "...ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడివైపున ఆసీనుడైయున్నాడు.... పాపాత్ములు తనకు వ్యతిరేకముగా చేసిన తిరస్కారమంతయు ఓర్చుకొనిన ఆయనను తలంచుకొనుడి." ***హెబ్రీ 12:2-3.*** యేసు శిష్యులలో యోహాను విశిష్టమైనవాడు. '.యేసు ప్రేమించినవాడు అని సంబోధించబడినవాడు. భోజన పంక్తిని ఆయన రొమ్మున ఆనుకొని ఆయన గుండె చప్పుడు విన్నవాడు. హృదయవేదనను స్పృశించినవాడు. శిష్యులందరిలో యోహాను మాత్రమే నిండు వృద్ధాప్యము వరకు జీవించినవాడు అని సంఘచరిత్ర సాక్ష్యమిచ్చుచున్నది. అట్టి యోహానుకు దక్కిన భాగ్యమును గూర్చి ఈలాగున వ్రాసినాడు. "మీ సహోదరుడను, యేసును బట్టి కలుగు శ్రమలోను రాజ్యములోను సహవాసములోను పాలివాడనైన యోహానను నేను దేవుని వాక్యము నిమిత్తమును యేసును గూర్చిన సాక్ష్యము నిమిత్తమును పత్మాసు ద్వీపమున పరవాసినైతిని." ***ప్రకటన 1:9.***

కొరింథీ సంఘమునకు అపోస్తలుడైన పౌలు వ్రాసిన రెండవ ఉత్తరములో 11:23-29 లో ఉన్న లిష్టులో చెరసాల బాధలు, దెబ్బలు, ప్రాణాపాయములు, బెత్తముల దెబ్బలు, రాళ్ళ దెబ్బలు, సముద్రములో శ్రమలు, ప్రయాణములలో శ్రమలు, వివిధ రకములైన పరిస్థితులగుండా వచ్చిన ఆపదలు, ప్రయాస, కష్టము, జాగరణము, ఆకలి దప్పిక, ఉపవాసము, చలి, దిగంబరత్వము ఇంక చెప్పవలసినవి అనేకమును సంఘము తనను గూర్చిన చింత, భారము. ఒక వ్యక్తిగా పౌలు జతపనివానిగా పొందిన అనుభవాలు.

సంఘము ఒక ఇంటిలోనుండి ప్రారంభమై, ఒక పట్టణము, ఒక ప్రాంతమును, ఒక దేశమును, యావత్ భూలోకమును తన ప్రభావమునకు గురిచేయుటకు బాధ్యులు దేవుని తోను, ఆయన కుమారుడైన యేసుక్రీస్తు తాను పరిశుద్ధాత్మ నడిపింపులో జతపనివారుగా సేవచేసిన గొప్ప సాక్షి సమూహమే. ఆ సాక్షి సమూహములో చేయు భాగ్యము ప్రతి క్రైస్తవ

సోదరికి, సోదరునికి ప్రభువు అనుగ్రహించును గాక!.

పరిశుద్ధుడైన దేవుని దృష్టిలో స్నేహమునకున్న స్థానము విశిష్టమైనది. "మనుష్యుడు తన స్నేహితునితో మాట్లాడునట్లు యెహోవా మోషేతో ముఖాముఖిగా మాట్లాడుచుండెను." ***నిర్గమ 33:11a.*** దేవునితో స్నేహము ముఖాముఖి అనుభవమల జీవితము.

"అంతట అబీమెలెకు అతని స్నేహితుడైన అహుజతు... గెరారునుండి అతని యొద్దకు వచ్చిరి..." ***ఆదికాండము 26:26.*** "...నాతాను కుమారుడైన జాబూదు రాజు సముఖములోని మిత్రుడను మంత్రియునై యుండెను." ***1 రాజులు 4:5.*** స్నేహితుడు రాజు యొక్క ఆంతరంగిక నమ్మకస్థుడైన సలహాదారుడు. విశ్వాసులకు తండ్రియనబడిన అబ్రహాము దేవుని స్నేహితుడిగా గుర్తించబడెను. ***2 దిన॥ 20:7, యాకోబు 2:23.***

జ్ఞానియైన సొలోమోను స్నేహము యొక్క విలువను వ్రాస్తూ - "నిజమైన స్నేహితుడు విడువక ప్రేమించును." ***సామెతలు 17:17.*** "... సహోదరుని కంటెను ఎక్కువగా హత్తియుండు స్నేహితుడు కలడు.." ***సామె॥ 18:24b.*** "హృదయశుద్ధిని ప్రేమించుచు దయగల మాటలు పలుకువానికి రాజు స్నేహితుడగును." ***సామెతలు 22:11*** "మేలు కోరి స్నేహితుడు గాయములు చేయును." ***సామెతలు 27:6.***"...చెలికాని (స్నేహితుని) హృదయములోనుండి వచ్చు మధురమైన మాటలు హృదయమును సంతోషపరచును. నీ స్నేహితునినైనను, నీ తండ్రి స్నేహితునినైనను విడిచిపెట్టకుము." ***సామెతలు 27:9-10.***

యేసుక్రీస్తు ప్రభువు శిష్యులు, శిష్యురాండ్రు ఆయన యొక్క స్నేహితులే. గడచిన రెండువేల సంవత్సరాలుగా తన తండ్రితో కలసి ఈ లోకములో ఆయన దివారాత్రులు పనిచేయుచున్నాడు. ఆయన అట్లు పనిచేస్తూ నేటికి ప్రపంచజాబితాలో సుమారు 180 వేల కోట్ల మందిని ఈనాడు బ్రతికున్న వారిని రక్షించుకున్నాడు. యేసులో నిద్రించి క్రీస్తులో మృతిచెంది ఆయనతో ఉన్నవారు ఎన్నో కోట్లమంది అయినా ఈనాటి ప్రపంచజనాభా లెక్కల ప్రకారము సుమారు 500 కోట్లకంటె ఎక్కువ మంది ఇంకా రక్షణ పొందలేదు. మన దేశములో నయితే నూటికి 90 మందికి పైగా ఇంకా రక్షణ పొందలేదు.

స్నేహమునకున్న గొప్ప లక్షణము ఇచ్చుట, కాదనుకొనుటకు, పోగొట్టుకొనుటకు ఎప్పుడు ముందుంటుంది. అందుకే యేసుప్రభువు "తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టుదాని కంటె ఎక్కువైన ప్రేమ గల వాడెవడును లేడు." ***యోహాను 15:13*** అని తన ప్రియ శిష్యులతో చెప్పినాడు.

ప్రియ చదువరీ! నీవు ఒకవేళ యేసుప్రభువు శిష్యుడు లేక శిష్యురాలవైతే నీవు తప్పకుండా ఆయన స్నేహితుడు/స్నేహితురాలవు. అంటే ఆయన ద్వారా పరిశుద్ధాత్మ నడిపింపులో తండ్రియైన దేవుని జతపనివారమే. మన ప్రాణమడుగు హక్కు ఆయనకు మనమే ఇష్టపడి ఇచ్చాము. కావున మన కానుకలు తప్పక అడగకుండానే ఇచ్చుటకు మనము ఎల్లప్పుడు సంసిద్ధులమని సదా నమ్ముచున్నాము.

**... క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు ...**

***మన నగరములో నుండి యేసుప్రభువు చేయుచున్న పరిచర్యలలో గ్రీన్‌వ్యాలీ పరిచర్య ఒక భాగమే. కావున మన మందరము ఈ ప్రభువు పరిచర్యను బలపరచుటకై ధారాళముగా వారితో ప్రతిదానిలో పాలివారమగుటకు దేవుడు తన కృపను విస్తరింపచేయును గాక!.*** ఆమెన్ ! మారనాథా !

* * * * * *

## మీరు వేటిని స్పాన్సర్ చేయవచ్చు ?...

పత్రిక ప్రచురణకు అయ్యే ఖర్చును, పాంప్లెట్స్, చర్చి పేరుతో గల బోర్డ్, ప్రింటర్, స్కానర్, వీడియో కేమ్‌కార్డర్, ఫొటో కెమేరా, కుర్చీలు, టేబుల్స్, వాయిద్య పరికరాలు, చర్చికి అవసరమైయే సౌండ్ సిస్టమ్, చర్చి స్థలమునకు కావల్సిన ఆర్థిక వనరులను, ఇతర వస్తువులు, వస్త్రములు, బట్టలు... మొ॥

దేవుడు మిమ్మును ప్రేరేపించునకొలది మీరు వేటినైనా స్పాన్సర్ చేయవచ్చు.

## మీరు ఈ పత్రికకు స్పాన్సర్ చేయ్యాలనుకుంటున్నారా ?



ఈ పత్రిక పరిచర్యకు ప్రతినెల దేవుని ప్రేరేపణకొలది అర్పణలు పంపగోరుచున్నవారు, సువార్త పరిచర్య అనే పొలములో మీరు విత్తగోరిన ఆర్థిక సహాయం అనే విత్తనం నూరంతలుగా ఫలించునట్లు ప్రార్థనా పూర్వకముగా మీ యొక్క అర్పణలు పంపగలరు.

ఉత్సాహాముగా ఇచ్చువారిని దేవుడు ఎంతో ప్రేమించును. 2 కొరింథీ 9:6

కన్నీరు విడుచుచూ విత్తువాడు సంతోషగానముతో పంటకోసెదరు. కీర్తన 126:5

## ఇచ్చిపుచ్చుకోవడమే క్రిస్మస్ పండుగ

గ్రీన్‌వ్యాలీ సంస్థ ఆధ్వర్యంలో నడిపించబడుతున్న సంఘాలలో ధనవంతులకంటే పేదవారే ఎక్కువ! నిరుపేద విధవరాండ్రు, పేదబాలబాలికలు, అనారోగ్యంగా ఉన్నవారు... అందరూ పండగ చేసుకోవాలని ఆరాటపడేవారే గాని వారి ఆశతీరాలంటే దీవించబడిన ప్రియ క్రైస్తవ విశ్వాసులే వారికి ఆ ఆనందాన్ని పంచి ఇవ్వగలరు. దయచేసి ఆలోచించి సంప్రదించండి.

- ఎడిటర్

దేవుడు మిమ్మును ప్రేరేపించినకొలది ఈ పత్రికపరిచర్యకు స్పాన్సర్ చేయాలనుకునే వారు మీ అర్పణలను CHEQUE / D.D. / M.O. / ONLINE ద్వారా పంపించవచ్చు.

ONLINE : Andhra Bank, G.V.M.W.A., A/c No. 063310011020800

SBI Bank, P.B. Tukaram, A/c No. 30707624843

మా చిరునామా

P. B. TUKARAM, **Pastor**
Post Box No:139, Sivajipalem,
Visakhapatnam-530 017, A.P.
**Cell :** 9866 787 557. **E-mail :** gvm_vizag@yahoo.co.in

# జి.శ్యామ్ ప్రసాద్ గారి జీవితంలో దేవుడు చేసిన మేలులు...



శ్యామ్ ప్రసాద్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు.



పరిమళ పుష్ప గారికి జన్మదిన శుభములు.



మాస్టర్ జోయల్ కాదేషు కు జన్మదిన శుభాకాంక్షలు.

## జి. శ్యామ్ ప్రసాద్ గారి రిటైర్‌మెంట్ ఫంక్షన్ దృశ్యాలు

**Wish you a HAPPY RETIRED LIFE** D.O.R : May 31,2011






అడ్మిరల్ సూపరింటెండెంట్, నావల్ డాక్‌యార్డ్, విశాఖపట్నం
మేనేజర్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్, విశాఖపట్నం

# గ్రీన్‌వ్యాలీ సంఘ కార్యక్రమములు

**ప్రతీ ఆదివారం ఆరాధన**

ఉదయం 10:00 గం॥ల నుండి మధ్యాహ్నం 1:00 గం॥ల వరకు
మరియు ఉ॥ 11:00 గం॥ నుండి మ॥ 12:00 గం॥ల వరకు సండే స్కూల్.

**ప్రతీ మంగళవారము**

మధ్యాహ్నం 2:00 గం॥ల నుండి 4:00 గం॥ల వరకు స్త్రీల కూడిక.

**ప్రతీ గురువారము**

మ॥ 3:30 గం॥ల నుండి సా॥ 5:30 గం॥ల వరకు.
స్థలం : తోటగరువు, కొండ శివారు ప్రాంతం, ఆరిలోవ.

**ప్రతీ శుక్రవారము**

ఉ॥ గం॥ 11.00 నుండి మ॥ 3 గం॥ల వరకు ఉపవాస కూడిక.

ప్రతీ నెల రెండవ శుక్రవారం రాత్రి 10 గం॥ల నుండి తెల్లవారుజామున 5 గం॥ల వరకు
సంపూర్ణ రాత్రి ప్రార్థన జరుగును.

**ప్రతీ నెల**

ఆఖరి మూడు రోజులు ఉపవాస ప్రార్థనలు
సమయము : ఉ॥ 11:00 గం॥ నుండి మ॥ 3:00 గం॥ల వరకు

**ప్రతీ నెల మొదటి శనివారము**

ఉ॥ 10:00 గం॥ నుండి మ॥ 4:00 గం॥ల వరకు సువార్త ప్రచారం.

POSTAL REGN. NO. VSP/173/2011-13 RNI No. APTEL/2010/35254.




## GREEN VALLEY MINISTRIES & FAMILY

**From : Editor Green Valley,** P. B. TUKARAM, **Pastor.** P.Box No:139, Sivajipalem, VSP-530 017, A.P. **Cell:**9866 787 557.**e-mail :** gvm_vizag@yahoo.co.in

**Printed Papers Only**

**OWNED, EDITED, PRINTED & PUBLISHED BY** : **Rev.P.B.Tukaram**, D.No:9-6-30, Shivaji Park Road, Shivaji Palem, Vizag-530017, A.P., INDIA. **Printed at : Priyanka Graphics, # 48-12-1/1, Srinagar, Asilmetta, Vizag-17, INDIA.**